ఫ్రై డే డ్రై డే పాటిద్దాం

మలేరియా అధికారి వైవి.లక్ష్మణరావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఫ్రై డే డ్రై డే పాటించి దోమల ద్వారా వచ్చు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోదకాలు, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులను అరికడదామని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం కడకట్ల పరిధిలోని 32, 34, 35వ వార్డులో జరుగుతున్న వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. దోమలు వృద్ధిచెందే ప్రదేశాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయుట ద్వారా దోమలు రాకుండా కాపాడుకోవచ్చునని పిలుపునిచ్చారు. దోమల నివారణకు ప్రతిఒక్కరూ ఫ్రై డే డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు జ్యోతి, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

ఆక్వాకు 'భరోసా' కరువు..!

అప్పులఊబిలో కూరుకుపోతున్న ఆక్వా రైతులు

మేత, మందుల ధరలు పెరుగుదల, నాణ్యమైన సీడ్ కరువు

పెట్టుబడులు తడిసి మోపెడు.. పంటకు దక్కని ధర

దిక్కుతోచని స్థితిలో పోరుబాటకు దిగిన రైతులు

కిలో రొయ్యకు ఖర్చు రూ.270.. ధర మాత్రం రూ.230

పదెకరాలు దాటిన ఆక్వాచెరువుకు విద్యుత్ సబ్సిడీ నిల్

రేపు ఆకివీడులో ఆక్వారైతుల భారీ సమావేశం

భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆక్వా రైతులకు భరోసా లేకుండా పోయింది. పండించిన పంటకు సరైన ధర దక్కకపోవడం, మేత, మెడిసిన్ ధరలు పెరిగిపోవడం, నాణ్యమైన సీడ్ దొరక్క ఆక్వా రైతులు పడుతున్న కష్టాలు రోజురోజుకూ వర్ణణాతీతంగా మారుతున్నాయి. ఆక్వాసాగు చేయాలంటేనే భయపడే పరిస్థితికి రైతులు చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన ఆక్వా రైతులకు నిరాశే మిగిలింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 2.90 లక్షల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో లక్షా 32 వేల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో లక్షా 60 వేల ఎకరాల్లో ఆక్వాసాగు సాగుతోంది. రెండు జిల్లాల్లో దాదాపు లక్షన్నర ఎకరాలకు పైగా రైతులు రొయ్యల సాగు చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడినా అప్పులు తప్ప చిల్లిగవ్వ లేకపోవడంతో ఆక్వా రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ప్రభుత్వానికి డాలర్లు తెచ్చే ఆక్వా సాగు గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న ఆవేదన రైతుల్లో నెలకొంది. దీంతో గత కొన్ని రోజులుగా పాలకొల్లు, వీరవాసరం, భీమవరం, ఆకివీడు వంటి మండలాల్లో ఆక్వా రైతులు తమ సమస్యలపై ఆందోళనలు చేసి అధికారులకు వినతిపత్రాలు సైతం ఇవ్వడం జరిగింది. తమ సమస్యలపై పెద్దఎత్తున పోరాటం చేస్తే తప్ప ప్రభుత్వం దిగిరాదని భావించి బుధవారం ఆకివీడులో ఆక్వా రైతులంతా భారీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. మండలాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకుని ఇక నుంచి ఆక్వా సమస్యలపై పోరాడే విధంగా భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకోవాలన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది.

కొండెక్కిన మేత, మందులు ధరలు.. పంటకు ధర పతనం

ముడిసరుకు ధరలు తగ్గినా మేత ధరలు మాత్రం తగ్గడం లేదు. సోయాబీన్ టన్ను ధర లక్షా ఐదు వేల రూపాయల వరకూ ఉంది. మిగిలిన మేత ధరలు సైతం అదేస్థాయిలో ఉండడంతో ఆక్వా రైతులకు మేత కొనుగోలు భారంగా మారింది. మందులకు సంబంధించి మినరల్స్ టన్ను ధర రూ.80 వేల నుంచి రూ.90 వేల వరకూ పలుకుతోంది. వనామీ రొయ్య మేత ధరలు గతంలో టన్ను రూ.45 వేలు ఉండగా ఏకంగా రూ.లక్షా ఐదు వేల వరకూ పెరిగిపోయింది. దీంతో రైతులకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఎకరాకు రొయ్యల చెరువుకు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షల వరకూ ఖర్చవుతున్నట్లు ఆక్వారైతులు చెబుతున్నారు. మేత, మందుల ధరలు పెరిగిపోయి పెట్టుబడి భారీగా అవుతుంటే.. పండిన పంటకు మాత్రం ధర ఉండడం లేదు. వంద కౌంట్ కిలో మొన్నటి వరకూ రూ.260 ఉండగా ప్రస్తుతం రూ.230కి పడిపోయింది. 40 కౌంట్ ధర కిలో రూ.420 నుంచి రూ.360లకు దిగిపోయింది. 50 కౌంట్ ధర రూ.380 నుంచి రూ.350 తగ్గిపోయింది. కిలో రొయ్యకు రూ.270 ఖర్చవుతుంటే ధర మాత్రం కిలోకు రూ.230 ఉంది. దీంతో ఆక్వా రైతులకు ఏవిధంగా మిగులు ఉంటుందో ప్రభుత్వం చెపాల్సి ఉంది. ఆక్వా సీడ్స్‌పై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోయింది. దీంతో నాణ్యమైన సీడ్ దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొంది.

విద్యుత్ సబ్సిడీ కొందరికే..

ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50లకే ఇస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. విద్యుత్ సబ్సిడీ అందరికీ ఇవ్వకుండా కొందరికి మాత్రమే ఇస్తోంది. పదెకరాలు దాటిన చెరువులకు సబ్సిడీ లేకుండా చేశారు. రొయ్యల సాగు ఖర్చుతో కూడుకుంది. దీంతో ఇద్దరు ముగ్గురు రైతుల కలిసి పదెకరాల చెరువు లీజుకు తీసుకుని సాగుచేస్తుంటారు. వారికి విద్యుత్ సబ్సిడీ మాత్రం ఇవ్వడం లేదు. దీంతో రైతుల భారీగా కరెంటు బిల్లులు చెల్లించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్‌ఫర్ ఏర్పాటుకు ఇచ్చే సబ్సిడీ సైతం ఇవ్వడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అదనపు ఛార్జీల కింద భారీగా వడ్డన విధిస్తున్నారంటూ రైతులు ఘొల్లుమంటున్నారు. ఇన్ని కష్టాల మధ్య ఆక్వా సాగు ఏవిధంగా చేయాలంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆక్వా రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించాలని అంతా కోరుతున్నారు. ప్రభుత్వం ఆక్వా రైతులకు న్యాయం చేస్తుందో లేదో చూడాల్సి ఉంది.

పిజిఆర్ఎస్ ద్వారా 367 అర్జీలు స్వీకరణ

కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి ఇతర అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కారం చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. తహశీల్దార్లు ప్రతి అర్జీనీ పరిశీలించి ఎండార్స్మెంట్లను ఇవ్వాలన్నారు. సంబంధిత ఆర్‌డిఒ వారి పరిధిలోని మండలాల్లో పర్యటించి ఎండార్స్మెంట్లను పరిశీలించాలని ఆదేశించారు. రీఓపెన్‌కు అవకాశం లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 367 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్ అప్పారావు పాల్గొన్నారు

వికలాంగురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

జూన్ నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తాం

మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ ఏడాది జూన్ నాటికి పెండింగ్లో ఉన్న టిడ్కో గృహాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పాలకొల్లు మున్సిపాల్టీలో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం, నాణ్యత ప్రమాణాలు లోపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. పట్టణంలో టిడిపి హయాంలో తాగునీటి కెపాసిటీ పెంచినందున వేసవిలో ఎక్కువ సమయం తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఇసుక, గనులు, లిక్కరు, విలువైన భూములను దోచుకుని రూ.వేల కోట్లలో అక్రమార్జనకు పాల్పడ్డారని రామానాయుడు విమర్శించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఇంటిని నిర్మించుకునే లబ్ధిదారులకు రూ.2.50 లక్షలు సబ్సిడీగా అందిస్తోందన్నారు.

అంగన్‌వాడీలపై పోలీసు నిర్బంధం

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల కోసం జల్లెడ పట్టిన పోలీసులు

ఎక్కడికక్కడే అడ్డుకుని ధర్నా భగ్నానికి యత్నం

పోలీసుల అదుపులో 300 మంది అంగన్‌వాడీలు

అయినా విజయవాడ తరలి వెళ్లిన అంగన్‌వాడీలు

భీమవరం : చేబ్రోలు వద్ద అంగనాడీలను నిలుపుదల చేసిన పోలీసులు

ప్రజాశక్తి - భీమవరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఆర్భాటంగా నిర్వహించి మహిళలకు సత్కారాలు చేసి, ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పి రెండు రోజులు గడవక ముందే అంగన్‌వాడీలపై తీవ్ర నిర్బంధాన్ని విధించింది. సాక్షాత్తూ కేంద్ర మంత్రి నుంచి జిల్లా కలెక్టర్, డిప్యూటీ స్పీకర్, పిఎసి ఛైర్మన్‌తో పాటు ఎంఎల్‌ఎలంతా మహిళల కోసం పలికిన పలుకులు నీటి రాతలుగా మిగిలాయి. తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు విజయవాడలో సోమవారం తలపెట్టిన మహాధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించింది. ఆదివారం రాత్రి నుంచి అంగన్‌వాడీల ఆచూకీ కోసం పోలీసులు గాలించారు. మహిళా పోలీసులను అంగన్‌వాడీల ఇళ్ల చుట్టూ తిప్పి ఆరా తీశారు. విజయవాడ మహాధర్నాకు వెళ్లొద్దంటూ కొంతమందికి హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే అంగన్‌వాడీలు ఇవేమీ పట్టించుకోకుండా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సోమవారం తెల్లవారుజాము నుంచి విజయవాడ పయనమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి తీవ్ర నిర్బంధాన్ని విధించింది. విజయవాడ బయలుదేరిన వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. మహిళలని చూడకుండా రోడ్డు పక్కనే నిర్బంధించి నిలువు కాళ్లపై నిలుపుదల చేశారు. పాలకొల్లు రైల్వేస్టేషన్లో 70 మందిని, తణుకు బస్టాండ్లో 30 మందిని, చేబ్రోలు వద్ద 40 మందిని, పెనుమంట్ర వల్లూరు వద్ద 20 మందిని, తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌లో 40 మందిని, మొగల్తూరుకు చెందిన 70 మంది అంగన్వాడీలను పోలీసులు నిర్బంధ విధించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది వరకూ విజయవాడ వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. కొంతమంది మహిళలు పోలీసుల నిర్బంధాన్ని బెదిరింపులను లెక్కజేయకుండా విజయవాడ మహాధర్నాకు తరలివెళ్లారు. మొగల్తూరుకు చెందిన కొంతమంది అంగన్‌వాడీలను విజయవాడ రైల్వేస్టేషన్లో నిర్బంధించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా అంగన్‌వాడీలు నేలపై బైఠాయించి ఆందోళనకు దిగారు. నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. పోలీసులు వ్యవహరించిన తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలపై పోలీసు నిర్బంధాన్ని, ప్రయోగించిన చర్యలను అంగన్‌వాడీ యూనియన్లు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

పాలకొల్లులో..

తణుకులో..

నరసాపురంలో ఆందోళన

నిర్బంధంతో ఉద్యమాన్ని ఆపలేరు

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి

అంగన్‌వాడీలు 42 రోజులు తమ సమస్యలపై ఉధృత పోరాటం చేశారు. అప్పట్లో టిడిపి, జనసేన మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 9 నెలలైనా హామీలు అమలుకు నోచుకోలేదు. 2019 నుంచి ఒక్కపైసా కూడా జీతాలు పెరగలేదు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, జిఒలు ఇవ్వడంతో పాటు పని భారాన్ని తగ్గించాలని కోరుతూ మహాధర్నాకు వెళ్తున్న వారిపై నిర్బంధం విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సమస్యలు పరిష్కరించకపోగా పరిష్కారం చూపాలని అడుగుతున్న పాపానికి అత్యంత దుర్మార్గంగా వ్యవహరించి నిర్బంధాన్ని ప్రయోగించడం దారుణం. కూటమి ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది.

నరసాపురం : విజయవాడ ధర్నాకు వెళ్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం పోలీసులతో నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడ వెళ్తున్న అంగన్‌వాడీలను నరసాపురం రైల్వేస్టేషన్లో డిఎస్‌పి జి.శ్రీవేద, పట్టణ సిఐ బి.యాదగిరి, ఎస్ఐ ముత్యాలరావుతో పాటు సర్కిల్ సిబ్బంది, మహిళ పోలీసులతో అడ్డుకున్నారు. వెయిటింగ్ హాల్లో వారిని నిర్బంధించారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకూ నోటికి నల్లగుడ్డ కట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా వారిపై పోలీసుల నిర్బంధాన్ని ప్రయోగించడం దారుణమన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.భోగేశ్వరి, వి.వెంకటలక్ష్మి, ఎస్.రామసీత, బి.సంగీత, పి.రాణి, పి.సుభాషిని పాల్గొన్నారు.

పాలకొల్లు : అంగన్‌వాడీల అక్రమ నిర్బందాన్ని ఖండిస్తున్నామని సిఐటియు నాయకులు జవ్వాది శ్రీనివాసరావు అన్నారు. చలో విజయవాడకు వెళ్ల నివ్వకుండా పోలీసులు అడ్డుకున్న నేపథ్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పాలకొల్లు రైల్వేస్టేషన్‌లో కూడా 100 మందిని నిర్బందించారని శ్రీనివాసరావు తెలిపారు. ధర్నాలో పద్మావతి, ధనలక్ష్మి, శ్యామల, నాగగౌరి, పెద్దిలక్ష్మి పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

తణుకు : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చలో విజయవాడ వెళ్తున్న అంగన్‌వాడీలను ఇంటి వద్ద నిర్బంధించడం, అక్రమ అరెస్టులు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు సాగిన పోరాటం అందరికీ తెలుసు అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎన్.ఆదినారాయణ బాబు, గార రంగారావు, కనకదుర్గ, ధనలక్ష్మి, రమాదేవి, మధు షీల, సుబ్బలక్ష్మి, కనక మహాలక్ష్మి, బిందు, సత్య, విజయ, నాగ దుర్గ, రాధా, వాణి శ్రీ, గంధం జ్యోతి, ఉమామహేశ్వరీ, లలిత కుమారి, రత్నకుమారి, వరలక్ష్మి, నాగలక్ష్మి, నాగదుర్గ పాల్గొన్నారు.

తణుకు : సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు విజయవాడలో జరిగే మహాధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ప్రయోగించింది. ఈ నేపథ్యంలో పలువురు అంగన్‌వాడీలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సుమారు 50 మంది అంగన్‌వాడీలను తణుకు బస్‌స్టాండ్‌లో పట్టణ ఎస్ఐ, ఎఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు అడ్డుకున్నారు. వారందరినీ పోలీసులు బలవంతంగా తీసుకొచ్చి ఒక చోట కూర్చోబెట్టి నిర్బంధించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పివి ప్రతాప్ మాట్లాడారు.

పెనుమంట్ర : విజయవాడలో జరిగే ధర్నాలో పాల్గొనేందుకు కదిలిన అంగన్‌వాడీ కార్యకర్తలకు అడుగడుగునా ఆటంకాలు ఎదురయ్యాయి. ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నా వారు విజయవాడ చేరుకున్నారని ప్రతినిధులు తెలిపారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

పెనుగొండ : మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్

ప్రజాశక్తి - ఆచంట

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. ప్రజాచైతన్య సైకిల్ యాత్ర సోమవారం ఉదయం మండలంలోని ఆచంట వేమవరం ప్రభుత్వ కాలనీకి చేరుకుంది. సైకిల్ యాత్రకు సిపిఎం నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కాలనీలో తాగునీరు, రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, తాగునీరు ఉప్పగా ఉంటుందని, రూ.20 ఖర్చు పెట్టుకుని టిన్ వాటర్ తాగుతున్నామని స్థానికులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇవ్వాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో కాలనీకి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ నీరు శుభ్రత లేని కారణంగా లబ్ధిదారులు కొనుక్కుని తాగవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు రణం అందజేయాలని, పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ ప్రజా చైతన్య యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని, దీనిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే బాధిత ప్రజలంతా పాల్గొని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు జక్కంశెట్టి సత్యనారాయణ, కేతా గోపాలన్, మామిడిశెట్టి రామాంజనేయులు, క్రాంతిబాబు, మండల నాయకులు పి.మోహన్ రావు, తలుపురి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, గుత్తుల రంగారావు, పిల్లి చంటిబాబు, బండి రంగారావు, కొండేటి సత్యనారాయణ, సిర్రా విగ్నేశ్వరుడు, గెద్దాడ త్రిమూర్తులు, మైలే వెంకట్రావు, కుసుమే జయరాజు, తోటపల్లి సత్యనారాయణ, దేవాబత్తుల రాధాకృష్ణ, పిల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

పోడూరు : ప్రభుత్వ కాలనీకి దారేదని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలోని మండలకేంద్రమైన పోడూరులో ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు వంటి సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర పాలకొల్లు నుంచి జిన్నూరు మీదుగా ఆదివారం రాత్రి పోడూరు చేరుకుంది. మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్‌తో కాలనీవాసులు మాట్లాడుతూ పోడూరులో చంద్రరాజు చెరువు వద్ద 2021-2023లో ఇచ్చిన జగనన్న లేఅవుట్లో 176 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, మౌలిక సదుపాయాలు లేవని, ముఖ్యంగా దారి లేదని ఎలా వెళ్లాలో తెలియడంలేదని వాపోయారు. దారికోసం డబ్బులు తీసుకొని, దారి ఏర్పాటుచేయలేదని స్థానికులు తెలిపారు. కొద్ది మందికి మాత్రమే గతంలో ఇళ్ల నిర్మాణం జరిగిందని, పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగి సొంతిల్లు పొందని లబ్ధిదారులు చాలా మంది ఉన్నారన్నారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి రెడ్ బుక్స్‌పై ఉన్న చిత్తశుద్ధి హామీల అమల్లో లేదని విమర్శించారు. తక్షణం ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సైకిల్ యాత్ర 560 కిలోమీటర్ల మేర 22 మండలాలు, ఆరు పట్టణాల మీదుగా వెళ్తుందని, ఈ యాత్రలో వచ్చే ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఉదయం పోడూరు నుండి మినిమించిలి పాడు వెళ్లి అక్కడ ఉన్న ప్రభుత్వ కాలనీని సందర్శించి కాలనీవాసులతో మాట్లాడారు. అక్కడ 73 మందికి పట్టాలిచ్చారని, మౌలిక సదుపాయాలు మాత్రం శూన్యం అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, కారుమంచి క్రాంతిబాబు, మండల కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆచంట : కాలనీ వాసుల సమస్యలు వింటున్న నాయకులు

పెనుగొండ : ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, కాలనీలో మౌలిక సదుపాయాలు వంటి పరిష్కారానికి సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో భాగంగా సోమవారం పెనుగొండ మండలంలో ములపర్రు, ఇలపర్రు, సిద్ధాంతం, వడలి, పెనుగొండ ప్రభుత్వ కాలనీల్లో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ గోంగూర తూం సెంటర్లో మాట్లాడుతూ గత ప్రభుత్వం తప్పుదాలే ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ప్రజలపై స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలను చీకటి గృహాలుగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజా రామ్మోహన్ రావు, జక్కంశెట్టి సత్యనారాయణ, వ్యకాస మండల కార్యదర్శి షేక్ పాదుషా పాల్గొన్నారు.

పోడూరు : వినతులు స్వీకరిస్తున్న గోపాలన్

రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరేరామ్

ప్రజాశక్తి - భీమవరం

ఢిల్లీ రైతు ఉద్యమ విరమణ సమయంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వమే నియమించిన పార్లమెంటరీ కమిటీ చేసిన సూచనలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిల్లా పుల్లారెడ్డి అధ్యక్షతన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరేరామ్ మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టాన్ని యధాతధంగా అమలు చేస్తున్నారన్నారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మరొక మూడు పథకాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించిందన్నారు. ప్రాథమిక సహకార సంఘాలు, పాడి రైతుల సహకార సంఘాలు, మత్స్యకార సహకార సంఘాలను పెట్టుబడుదారులకు అప్పగించడానికి చట్టం చేసిందన్నారు. డిజిటల్ అగ్రిమిషన్ పేరుతో రూ.11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు చేర్చడానికి పథకం రూపొందించిందన్నారు. నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీ అగ్రికల్చర్ మార్కెటింగ్ పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా మార్కెట్ చట్టాలలో సవరణ తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఈ చట్టాల ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానమే ఉండేదని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి ఉండదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు 11 డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కిలారి తవిటి నాయుడు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, బాలం విజయకుమార్, గండికోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇ-పంట డ్రాఫ్ లిస్టు ఏర్పాటు

గణపవరం : మండలంలో ఇ-పంట లిస్టు సోమవారం సరిపల్లి రైతు సేవా కేంద్రంలో గణపవరం వ్యవసాయాధికారి వై.ప్రసాద్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 20 రైతు సేవా కేంద్రాలలో పంట లిస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే జాబితాపై రైతు సేవా కేంద్ర పరిధిలో ప్రతీ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి జాబితాలో వివరాలు రైతులకు చదివి వినిపిస్తామని అన్నారు. జాబితాలో ఏదైనా పొరపాటు లు ఉంటే సంబంధిత రైతుసేవా కేంద్రాల సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. రైతులు వేసిన వరిపంట, ఇ-పంటలోని వరిపంట ఒకే విధంగా ఉండాలని అన్నారు. జాబితాలో తప్పులు సరిచేయటానికి ఈనెల 10న గ్రీవెన్సు మాడ్యూల్ ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఆకరి లిస్టులు ఈనెల 23న స్థానిక రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వేల్పూరులో విద్యుత్ సరఫరా నిలిపివేత

తణుకు రూరల్ : వేల్పూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వేల్పూరు, వీరభద్రపురం, రేలంగి, కావలిపురం, యర్రాయి చెరువు, మహాలక్ష్మి చెరువు, కొమరవరం గ్రామాలల్లో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ కె.నరసింహామూర్తి తెలిపారు. విద్యుత్ లైన్‌ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

'యువత పోరు'ను విజయవంతం చేయాలి

భీమవరం టౌన్ : ఈనెల 12వ తేదీన విద్యార్థులకు సంక్షేమ పథకాలు కొనసాగించాలని కోరుతూ చేపట్టిన యువత పోరును విజయవంతం చేయాలని వైసిపి పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి ఉమాబాల, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహారాజు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉండి నియోజకవర్గం పెదమిరంలోని జిల్లా కార్యాలయంకి కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రావాలని కోరారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నమిల్లి రాయుడు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చిగురుపాటి సందీప్, బూత్ కమిటీ అధ్యక్షులు డివిడి ప్రసాద్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వైసిపి క్యాంపు కార్యాలయంలో మాజీ డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. యువతపోరు నిరసన కార్యక్రమం బుధవారం అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఆచంట : విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి యువ నాయకులు చెరుకువాడ వెంకట నరసింహారావు అన్నారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కర్రి రామలింగేశ్వరరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుబ్బల వీరబ్రహ్మం, జిల్లా సెక్రెటరీ సుంకర నాగబాబు, పోడూరు జెడ్‌పిటిసి గుంటూరు పెద్దిరాజు పాల్గొన్నారు.

నరసాపురం : రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నిట్టనిలువునా మోసం చేసి మోసపూరితమైన పారిపాలన సాగిస్తుందని వైసిపి జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు బుడితి సుమన్ పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న 'యువత పోరు' నిరసన కార్యక్రమంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగుల భారీ సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు పంపాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి - ఆచంట

విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జనసేన జిల్లా సెక్రటరీ చిట్టూరు శ్రీనివాస్ అన్నారు. జనసేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐదు రోజుల వేడుకల్లో భాగంగా మొదటి రోజు మండలంలోని వల్లూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జనసేన నాయకులు మండెల శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్, కలర్ పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ 2015 నుంచి ఆచంట నియోజకవర్గంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఐదు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి పగో జిల్లా జాయింట్ సెక్రటరీ రావి హరీష్ బాబు, వల్లూరు గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వరస్వామి, మండల ఉపాధ్యక్షులు తోట ఆదినారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ఈనెల 14న పిఠాపురం వేదికగా జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక జనసేన కార్యాలయంలో జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ చలో పిఠాపురం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన రాష్ట్రానికి భవిష్యత్తు అని, ప్రజలు అనుకునే విధంగా సభ నిర్వహిస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎం హోదాలో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మైలవరపు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పాలకొల్లు : ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభలో భారీ ఎత్తున పాల్గొనాలని పాలకొల్లులో సోమవారం ప్రెస్ క్లబ్‌లో సమావేశమైన జనసేన ముఖ్యనేతలు అన్నారు. జిల్లా కార్యదర్శి బోనం చినబాబు, పట్టణ అధ్యక్షులు శిడగం సురేంద్ర మాట్లాడుతూ 3 వేలకు తక్కువ కాకుండా 10 బస్సుల్లో తరలి వెళ్లాలని నిర్ణయించారు. సమావేశంలో జన సైనికులు తులా రామలింగేశ్వర రావు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పినిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి

నరసాపురం : పిజిఆర్ఎస్ కార్య క్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కారం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆర్డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 79 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించడం జరిగిందని ఆర్డిఒ అన్నారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు పెట్టుకున్న అర్జీల క్షుణ్ణంగా పరిశీలించి అవసరం అయితే అర్జీదారుల పిలిపించుకుని సమస్య రీఓపెన్ కాకుండా, పదేపదే కార్యాలయాలు చుట్టూ తిరుగకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నలుగురు ముద్దాయిల అరెస్ట్

రూ.13 లక్షల విలువైన ల్యాప్‌టాప్స్, రౌటర్స్, సెల్‌ఫోన్స్ స్వాధీనం

డిఎస్‌పి ఆర్‌జి.జయసూర్య వెల్లడి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పట్టణంలోని నరసయ్య అగ్రహారంలోని ఒక ఇంటిలో బెట్టింగ్ ముఠాలోని నలుగురు ముద్దాయిలు జి.శివాజీ నాయుడు, వి.నాగాజీ, పి.ఎంఎస్ఎల్ఎన్ కె.చైతన్య వర్మ, కెవి.మణికంఠలను అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి రావూరి గణేష్ జైసూర్య తెలిపారు. వన్ టౌన్ సర్కిల్ పరిధిలో ఆదివారం ఎస్ఐ ఎం.నాగరాజు, సిబ్బంది సహాయంతో వారి వద్ద నుంచి రూ.13 లక్షల విలువైన 3 ల్యాప్‌టాప్స్, 2 రౌటర్స్, 54 సెల్ ఫోన్స్, 2 టేబుల్స్, 4 చైర్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ నాగరాజుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి ఆదేశాలను అనుసరించి తను, భీమవరం వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ బి.వై.కిరణ్ కుమార్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర రావు, కానిస్టేబుల్ జి.రామకృష్ణ, వి.శ్రీనివాస్, రాజేష్, లెనిన్, ప్రసాద్ బృందాలుగా ఏర్పడి బెట్టింగ్స్‌పై ప్రత్యేకంగా వ్యవహరించారన్నారు. రెండు యాప్ ఫికేషన్లో 19 బ్యాంక్ అకౌంట్లను తాము గుర్తించినట్లు చెప్పారు. 125 డిపాజిట్లు, 9 విత్ డ్రాలు కూడా జరిగాయన్నారు. లక్ష 62, 299 డిపాజిట్లను కనుగొన్నామన్నారు. ఈ కేసుకు సంబంధించి బెట్టింగ్ ఆర్గనైజర్ల వివరాలు చేయవలసి ఉందన్నారు. అలాగే ఈ బెట్టింగ్‌కు ఆర్గనైజర్ మహేష్ వర్మ అని తెలుసుకున్నామన్నారు. ముఠాల్లోని జూదగాళ్లు బీటెక్ పాలిటెక్నిక్ వంటి చదువులు చదివారన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు ఫోన్‌లో సులభంగా దొరుకుతున్నాయని, అందుబాటులో ఉన్నాయని చాలామంది యువత భాగిగా ఉండి పందాల వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. జూదాలు చాలా ప్రమాదకరమన్నారు. ఆరోగ్యం కూడా ప్రమాదంలోకి నెడుతుందన్నారు. నేడు యువత తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను దానిలో వెళుతున్నారా లేదా అనేది పరిశీలించుకోవాలన్నారు. తమ దృష్టికి బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు అయితే వన్ స్టాప్ విధానంలో కాన్ఫిడెన్ట్ ఇవ్వాలన్నారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మహిళల జీవితాల్లో వెలుగు రేఖ సావిత్రిబాయి పూలే

పలుచోట్ల వర్ధంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి - తణుకు

బడుగు బలహీన వర్గాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషిచేసిన మహానీయురాలు సావిత్రిబాయిపూలే అని మాజీ వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ వావిలాల సరళాదేవి అన్నారు. సోమవారం సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా తణుకు పాతవూరు గోస్తాని కాలువ వద్ద ఉన్న సావిత్రిబాయిపూలే విగ్రహంకి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సరళాదేవి మాట్లాడుతూ భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని అన్నారు. ఉద్యమ కారిణి, రచయిత్రి, ఎన్నో ఆశ్రమాలు నెలకొల్పి అభాగ్యులను అక్కున చేర్చుకున్న సేవామూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, చింతలపూడి సన్యాసిరావు, తాతపూడి మారుతీరావు, ఆకురాతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనుమంట్ర : పొలమూరులో ఐద్వా ఆధ్వర్యాన నివాళులర్పిస్తున్న నాయకులు

నరసాపురం : బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నరసాపురం పట్టణంలో భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే 128వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు జాతీయ బిసి సంక్షేమ సంఘం నరసాపురం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలుగా వాకా వరలక్ష్మిని నియమించారు. కార్యక్రమంలో రేవు శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ ఆముదలపల్లి వెంకటాచార్యులు, జిల్లా అధ్యక్షులు సందక రామకృష్ణ, కొప్పాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యాన..

పెనుమంట్ర : యావత్ భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయిని, తొలి బాలికా పాఠశాల వ్యవస్థాపకురాలు సావిత్రిబాయి పూలే జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శం అని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజ అన్నారు. సోమవారం మండలంలోని పొలమూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సావిత్రీ బాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె జీవితంలో అనేక ఘట్టాలను, ఆమె ఆ కాలంలో సామాజిక సమస్యలతో చేసిన పోరాటాలను విద్యార్థినులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని దుర్గ సరస్వతి మాట్లాడుతూ జీవితంలో ప్రతీ విద్యార్థిని ఎదగాలి అనుకోవాలని, ఎదగడానికి సావిత్రీ బాయి పూలే జీవిత చరిత్ర చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

కూటమి పక్షంలోనే విపక్షం..!

ప్రజాశక్తిపై ఆక్రోషం వెళ్లబుచ్చిన ఎంపిటిసి

వీరవాసరం : కూటమి పక్షం సభ్యులే విపక్ష పాత్ర పోషిస్తూ వీరవాసరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగిన తీరు పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కూటమి సభ్యులు మధ్యనున్న అసంతృప్తిని నాలుగు గోడల మధ్య చర్చించుకోవలసిన విషయాలను, అభివృద్ధిపై చర్చించవలసిన మండల పరిషత్ సమావేశాన్ని వేదిక చేసుకోవడం పట్ల వైసిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఇవేమి పట్టించుకోకుండా సమావేశం కొనసాగింది. మండల పరిషత్ సమావేశం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అధ్యక్షతన సోమవారం జరిగింది. సభ ప్రారంభంలోనే టిడిపి సభ్యుడు కొల్లేపర శ్రీనివాసరావు, జనసేన ఎంపిటిసి గుళ్లిపల్లి విజయలక్ష్మిలు మాట్లాడేందుకు ఎంపిపి అనుమతి ఇచ్చారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను ప్రతిపాదించిన పనులకు తీర్మాణాలు పొందినా సాంకేతిక అనుమతులు ఇచ్చే విషయంలో మండల కార్యాలయ అధికారులు తాత్సారం చేయడం వల్ల పనులు చేసుకోలేకపోయనంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మండల కేంద్రమైన వీరవాసరం ఎంపిటిసిగా ఉన్న నాకు నిధులు కేటాయింపులో వివక్ష చూపిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై రోడ్లు వేస్తున్నారంటూ ప్రజశక్తి పత్రికలో వరస కథనాలు వచ్చాయంటూ తన ఆక్రోషాన్ని ప్రజాశక్తిపై సమావేశంలోనే వెళ్లగక్కారు. నిధులు కేటాయింపులో తనపై ఎంపిపి వివక్ష చూపిస్తున్నారంటూ మాట్లాడిన విజయలక్ష్మి మరోసారి రోడ్డుపై రోడ్డు వేసేందుకు నిధులు దక్కించుకోవడం గమనార్హం. చివరకు సమీక్షలో కొనసాగకుండానే ఆమె నాకు ఏ నిధులు అవసరం లేదంటూ సమావేశం నుంచి మధ్యలోనే వెళ్లిపోవడం గమనార్హం. అయితే ఎంపిపిపై ఆగ్రహంతో ఉన్న విజయలక్ష్మి తనకు ఏ నిధులు అవసరం లేదంటూ, సాధారణ ప్రజాప్రతినిధిగానే ఉంటానంటూ సమావేశాన్ని వేదికగా ప్రకటించి వెళ్లిన ఆమె మాటపై నిలబడుతుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. అనంతరం ఎంపిపి దుర్గాభవాని మాట్లాడుతూ మండల పరిషత్ పాలకవర్గం ఏర్పడిన తొలినాలలో పార్టీలతో సంబంధం లేకుండా సభ్యులందరికీ సమానంగా నిధులు కేటాయించడం జరిగింది. ఈ విధంగా వీరవాసరం గ్రామానికి రూ.30 లక్షల నిధులు కేటాయించానని, అయితే పనులకు అవసరమైన తీర్మాణాలను వీరవాసరం పంచాయతీ ఇవ్వకపోతే అది నా తప్పుగా చూపించడం ఎంత వరకు సమంజసమన్నారు. నేను ఏ నిధులిచ్చినా గ్రామాలాభివృద్ధి కోసమేనన్నారు. ఇందులో నాకు ఎవరూ ప్రత్యేకం కాదన్నారు. సరిపడా నిధులు లేనప్పుడు ఎవరు అరిచినా నేను చేసేదేమిలేదన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. అంతకు ముందు కేటాయించిన నిధులతో పనులు చేసేందుకు అవసరమైన సాంకేతిక అనుమతులు, నామినేషన్ల పనులు చేసేందుకు, టెండర్ నోటీసులతో పనులు చేసేందుకు ఉన్న అడ్డంకులను ఎంపిటిసిలకు ఉన్న అపోహలపై ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సమావేశంలో వివరించారు. సమీక్షలో భాగంగా పంట కాలువ గట్లు ఆక్రమణలు గురవడంతో కాలువలను బాగుచేయలేని పరిస్థితితులున్నాయంటూ ఇరిగేషన్ ఎఇ తహశీల్దార్ అంజనేయులు దృష్టికి తీసుకురావడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. మండలంలో ఉన్న లోఓల్టేజ్ విద్యుత్ సమస్యను అధిగమించడానికి అన్ని చర్యలు త్వరలోనే పూర్తి చేస్తామంటూ ట్రాన్స్‌కో ఎఇ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అడ్డాల రాము, ఎంపిటిసిలు ఇందిర, కుటుంబరావు, ఉష, జోత్స్నదేవి, నీటి సంఘాల డిసి ఛైర్మన్ ఆకుల లీలాకృష్ణ, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో సభ్యులకు సమాధానమిస్తున్న ఎంపిపి

శరవేగంగా డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి - కాళ్ల

ప్రాతళ్లమెరక గ్రామంలో ప్రభుత్వ నిధులు, విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజు శివవర్మ ఆర్థిక సాయంతో పాటు గ్రామ సర్పంచి కంతేటి ఉష శ్రీనివాసరాజుల కృషితో పలు అభివృద్ధి పనులతో గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తోంది. గ్రామంలో రెండు వేల మీటర్ల పొడవునా సిమెంట్ డ్రెయినేజి పనులు చేసేందుకు కోటి రూపాయలు అంచనా వేశారు. విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజు శివవర్మ ఆర్థిక సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయి. సచివాలయం వద్ద ఉన్న మంచినీటి చెరువు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, పైపుల నిర్మాణ పనులు రూ.28 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో శరవేగంగా సిమెంట్ డ్రెయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజ శివ వర్మ ఆర్థిక సహకారంతో అంతర్గత రోడ్లలో సిమెంట్ డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ కార్యదర్శి ఏసుబాబు తెలిపారు.

డ్రెయినేజీ పనులు పరిశీలిస్తున్న గ్రామ కార్యదర్శి ఏసుబాబు

మారక ద్రవ్యాలను అరికట్టాలి

గణపవరం: యువకుల జీవితాన్ని నాశనంచేసే మారకద్రవ్యాలను అరికట్టేందుకు నేటి యువత నడుం కట్టాలని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. సోమవారం సాయంత్రం కాలేజీ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు మారక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను స్థానికులకు అవగాహన కల్పిస్తూ గణపవరం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలాకుమారి మాట్లాడుతూ మారక ద్రవ్యాల వల్ల యువత జీవితం నాశనం అవుతుందని అన్నారు. డ్రగ్స్‌కి యువత దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ర్యాలీలో డ్రగ్స్ వాడితే కలిగే పరిణామాలపై ప్రజలకి అర్థం అయ్యే రీతిలో ప్లేకార్డులు పట్టుకుని నినాదాలు చేసారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీ

గణపవరం : గణపవరం పంచాయతీ వద్ద సోమవారం ఉపాధి హామీ చట్టంపై సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచి మూరా అలంకారం, విస్తరణాధికారి పివి.సత్యనారాయణ, టిఎ.సురేంద్ర, కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

కెపి.పాలెంలో పశువైద్యశిబిరం

మొగల్తూరు : జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా సోమవారం మండలంలోని కెపి పాలెం సౌత్‌లో పశువైద్య శిబిరం నిర్వహించామని పశువైద్యాధికారిని డాక్టర్ జి.నీలిమ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని 86 పశువులకు వ్యాధి నివారణా టీకాలు వేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఉన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం : సర్పంచి

కాళ్ల : వేంపాడు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనతో పాటు పంచాయతీ పాలక వర్గంపై ఉందని గ్రామ సర్పంచి యిర్రింకి పద్మావతి అన్నారు. సోమవారం వేంపాడు గ్రామ పంచాయతీ సర్పంచి యిర్రింకి పద్మావతి అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఇంటింటా పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, సచివాలయం సిబ్బందిచే సర్వేలు తదితర వాటిపై చర్చించారు. పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో సర్పంచి, ఉప సర్పంచి విఆర్‌విఎస్.సత్యనారాయణరాజు (సుమన్), పంచాయతీ కార్యదర్శి సుంకర వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బంది హాజరు పరిశీలన

నరసాపురం : ప్రభుత్వ విప్, నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ సోమవారం నరసాపురం పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కొంతమంది ఉద్యోగులు మస్తరుకు హాజరై, విధులకు హాజరుకాకపోవడాన్ని గుర్తించి, మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌లను వివరణ కోరారు. తదుపరి పట్టణంలో గల ఎండుచేపల మార్కెట్‌ను సందర్శించి, అక్కడ వర్తుకులు నిర్వహించే వ్యాపారాలను గమనించారు. ఈ సందర్భంగా ఎండుచేపల మార్కెట్‌లోని వ్యాపారులు తమ సమస్యలను ఎంఎల్‌ఎ నాయకర్‌కు విన్నపించారు. వాటిని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్యను ఆదేశించారు.

సాగునీటి పనులకు రూ.37.63 కోట్లు మంజూరు

పాలకొల్లు : నియోజకవర్గంలోని 99 పనులకు రూ.37.63 కోట్లు మంజూరయ్యాయని, టెండర్ల ప్రక్రియ పూర్తవగ్గానే పనులు మొదలు పెడతామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. 8 నెలల్లో పాలకొల్లు రైతాంగం పనులకు రూ.80 కోట్లు మంజూరు అయ్యాయని, రైతన్నలకు మంచి రోజులు రాబోతున్నాయని మంత్రి అన్నారు. నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు పాల్గొన్నారు.

మొండికోడు ఆక్రమణల తొలగింపు

ఉండి : ఉండి గోరింతోటలోని మొండికోడు ఆక్రమణలను ఉండి డిసి ఉపాధ్యక్షులు మంతెన సాయిలచ్చిరాజు ఆధ్వర్యంలో సోమవారం అధికారులు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కావడి నాగార్జున మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు ఎదురుకానంత వరకు ఆక్రమణలు ఇబ్బంది లేదని, కాని రైతులకు, ప్రజలకు ఎదురయ్యే ఆక్రమణలు వెంటనే తొలగించాల్సిందిగా స్థానిక ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆదేశాలు జారీచేశారని అన్నారు. రైతు శ్రేయస్సుకు ఇబ్బందులు కలిగించే వారు ఎంతటి వారైనా పార్టీలు, కులాలు చూడొద్దని ఎంఎల్‌ఎ తమకు సూచించారన్నారు. అనంతరం డిసి ఉపాధ్యక్షులు మంతెన సాయి లచ్చిరాజు మాట్లాడుతూ మొండికోడు దిగువన 500 ఎకరాలకు నీరు అందుతుందని, కానీ కొంతమంది మొండికోడును ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని, దీంతో దిగువన రైతులు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా తాను ఇతర రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం లేకపోయిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు దృష్టికి మొండికోడు ఆక్రమణల గురించి తీసుకు వెళ్లగానే స్పందించిన ఆయన రైతులకు ఇబ్బందులు అయ్యే ఆక్రమణలు వెంటనే తొలగించాల్సిందిగా అధికారులను ఆదేశించారన్నారు. అధికారులు వెంటనే ఆక్రమణదారులకు నోటీసులు అందజేసి నేడు ఆక్రమణల తొలగింపు ప్రారంభించడం జరిగిందన్నారు. ఎంఎల్‌ఎకు రైతులు ఇందుకూరి గజపతిరాజు, పాకలపాటి రాము, శ్యాం ప్రసాద్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు మహాధర్నాకు తరలిరావాలి

ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ

పెనుగొండ : ఈనెల 12వ తేదీన విజయవాడలో జరిగే మహా ధర్నాకు ప్రతిఒక్కరూ తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ పాదుషా తెలిపారు. సోమవారం దేవ మంచినీటి చెరువులో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని కలిసి కూలీల సమస్యలపై కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 14 గ్రామాల్లోని కూలీలందరూ ఇక్కడ పనిచేస్తున్నారన్నారు. కార్మికులకు రోజుకి వేతనం రూ.300 ప్రభుత్వం ఇస్తుందని చెప్తున్నా కూలి మాత్రం రూ.250 మాత్రమే చెల్లిస్తున్నారని కూలీలు విన్నవించుకున్నారు. రోజుకి కూలి రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

PUBLIC NOTICE

This Public Notice to given on Behalf of my client Smt. Korapati Veera Kumari, W/o korapati Venkata Subbarao, R/o. Atchannapalem (V), Nallajerla (M), E.G. as Follows.

My Client Lost the Link of Documents of Regd. Gift deed Doc.No. 1666/2025 i.e. Gort. Patta issued in the Name of Deceased Gorapati Yeswatnam While She was travelling to Tadepalligudem. Therefore this public notice is issued to all that any body was in the Possession of the said Original document they shall come Forward with documentary Proof with in 7 days from date of this notice to under Signed Else of Shall Dee med that they are no Claims (OR) Objestions Over the Seheduled Properly and Transctions will be Proceed with

PAMMI VNV BHADRUDU,
Advocate
Tadepalligudem

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ఆచంట : ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన కల్వరి గాస్పెల్ హెల్పింగ్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకొచ్చినట్లు ఆ ట్రస్ట్ అధ్యక్షులు చదలవాడ పాల్ అన్నారు. కల్వరి గాస్పెల్ హీలింగ్ ట్రస్ట్ ఆచంట పంచాయతీ పరిధి కౌరుపాలెంలో మూడు క్రైస్తవ సంఘాలకు చెందిన మహిళలకు, పురుషులకు 50 మందికి దుస్తులు పంపిణీ చేశారు. కల్వరి గాస్పెల్ హెల్పింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు వైద్య శిబిరాలు, పేదలకు, వితంతులకు చేయూత నిచ్చే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, నడిపూడి గ్రామానికి చెందిన బాలం మహాలక్ష్మి, భర్త: కుడిపూడి లక్ష్మీనారాయణ, డోర్ నెం. 2-87 నకు చెందిన **M6096170** నెంబర్ గల పాస్‌పోర్ట్ విశాఖపట్నం వారు 06-02-2015న జారీ చేసిన పాస్‌పోర్ట్ పోయినది. నడిపూడి నుంచి జిరాక్స్ నిమిత్తం పెనుగొండ మోటర్ సైకిల్‌పై వెళుతుండగా పాస్‌పోర్ట్ కలిగిన కవరు మార్గమధ్యలో పడిపోయినది. ఆ కవరులో విశాఖపట్నం వారి జారీ **M6096170** ఒరిజినల్ పాస్‌పోర్ట్ కలిగి ఉంది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌ను సంప్రదించగలరు.

బాలం మహాలక్ష్మి
భర్త: కుడిపూడి లక్ష్మీనారాయణ,
డోర్ నెం. 2-87, నడిపూడి,
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా
ఆంధ్రప్రదేశ్, పిన్. నెం: 534326
సెల్: 95500 83497

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు వారి కోర్టులో
O.S. No. 58/2021

Between:
కానుమిల్లి వెంకట నారాయణ (Died) వగైరా ...Plaintiffs
Vs
1. శెనగళ్ళ రాధా కృష్ణవేణి @ కృష్ణవేణి
2. ఉప్పలపాటి అన్వేష్ ...Defendants

To:
D-2 : ఉప్పలపాటి అన్వేష్, S/o. ఫకీరు, వయస్సు 38, బ్యాంక్ కాలనీ చివర, గుణం నాగబాబు గారి ఇంటివద్ద, పాలకొల్లు, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా సమనులు పంపించినప్పటికిన్నీ అవి మీకు అమలు జరగనందున, ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా లో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల **ది. 07-04-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి, మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో తదుపరి గ్రంధము జరుపబడును.

(శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

జి.వి. సుబ్బారావు M.Sc., B.L.,
అడ్వకేట్
వెలమగూడెం, పాలకొల్లు
సెల్: 98494 18841

పాలకొల్లు
ది. 10-03-2025

దస్తావేజు పోయినది

నా క్లైయింటు నాకు ఇచ్చిన సంజాయిషి ప్రకారం: తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అచ్చన్నపాలెం గ్రామ కాపురస్తులైన కొరపాటి వెంకట సుబ్బారావు గారి భార్య వీరాకుమారి అభ్యర్ధన:

పై గ్రామంలోని R.S.No. 323/331 లోని Door No. 2-103 గల R.C.C. బిల్డింగ్ వారికి వారి సోదరుడు మరియు తల్లి గారి ద్వారా Gift Settlement దస్తావేజు ద్వారా వారికి వచ్చియున్నది. దానికి లింక్ డాక్యుమెంట్ అయినటు వంటి ప్రభుత్వ పట్టా అనగా తహశీల్దారు నల్లజర్ల మండలం ద్వారా వారి తండ్రి గారైన గారపాటి ఏసురత్నం గారికి పై తెలిపిన స్థలం రిత్యా ఇవ్వబడిన పత్రం, కొన్నిరోజుల క్రితం తన స్వగృహం అచ్చన్నపాలెం నుండి తాడేపల్లిగూడెం వెళ్ళుతుండగా పోగొట్టుకొనియున్నారు. కావున ఆ పత్రము ఎవరికైనా దొరికిన యెడల నా క్లైయింటుకు అందజేయగలరు.

P.V.N.V.BHADRUDU
Advocate
Tadepalligudem
Mob No. 77023 11197

గ్రామపంచాయతీ కార్యాలయము, దాకరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.03/2025 తేది.10-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, దాకరం గ్రామపంచాయితీ నందు 2025 - 26 సం॥లు అనగా ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించు నిమిత్తం టెండర్లు పిలవడమైనది. టెండరు ది. 14-03-2025 తేది సాయంత్రం 4.00 గం॥లోగా గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని లేదా రిజిష్టర్ పోస్ట్ ద్వారా గాని అందజేసి రూ.50/- లు టెండరు డిపాజిట్ (ఒక్కొక్కరికి) చెల్లించి రశీదు పొందవలెను.

వ.నెం.	పని వివరము	కావలసిన వ్యక్తులసంఖ్య
1	పారిశుధ్య నిర్వహణ, వీధులు ఊడ్చుట, డ్రైన్లు శుభ్రపరుచుట SW Pc షెడ్ వద్ద పనిచేయుట	2
2	రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ-మోటరు స్విచ్ ఆపరేటర్ పైపు లైను రిపేరు మరియు ఓ హెచ్ ఎస్ ఆర్ లు శుభ్రపరుచుట మరియు క్లోరినేషన్	1
3	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ	1

టెండరు దరఖాస్తు ఫారం మరియు టెండరు దాఖలు చేయుటకు గాను నియమావళి మరియు ఇతర విషయముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయితీ దాకరం వారి నుండి పూర్తి వివరములు పొందగలరు.

సం/- **శ్రీ జాస్తి రాఘవేంద్రరావు**
సర్పంచ్, దాకరం గ్రామపంచాయితీ

సం/- **శ్రీ ఎల్. శివనాగేశ్వరరావు**
పంచాయితి కార్యదర్శి, దాకరం గ్రామపంచాయితీ

నోట్: గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.

గ్రామపంచాయతీ కార్యాలయము, పెయ్యేరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.04/2025 తేది.10-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెయ్యేరు గ్రామపంచాయితీ నందు 2025 - 26 సం॥లు అనగా ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించు నిమిత్తం టెండర్లు పిలవడమైనది. టెండరు ది. 15-03-2025 తేది సాయంత్రం 4.00 గం॥లోగా గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని లేదా రిజిష్టర్ పోస్ట్ ద్వారా గాని అందజేసి రూ.50/- లు టెండరు డిపాజిట్ (ఒక్కొక్కరికి) చెల్లించి రశీదు పొందవలెను.

వ.నెం.	పని వివరము	కావలసిన వ్యక్తులసంఖ్య
1	పారిశుధ్య నిర్వహణ, వీధులు ఊడ్చుట, డ్రైన్లు శుభ్రపరుచుట	2
2	క్లాప్ మిత్ర గ్రామములోని చెత్త తరలింపు SW Pc షెడ్ నిర్వహణ	4
3	చెత్త వ్యాన్ డ్రైవర్ - చెత్తబండి నడుపుట	1
4	మోటారు స్విచ్ ఆపరేటరు ఓ హెచ్ ఎస్ ఆర్ శుభ్రపరుచుట, క్లోరినేషన్, మంచినీటి సరఫరా పథకము నిర్వహణ	2
5	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ	1

టెండరు దరఖాస్తు ఫారం మరియు టెండరు దాఖలు చేయుటకు గాను నియమావళి మరియు ఇతర విషయముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయితీ పెయ్యేరు వారి నుండి పూర్తి వివరములు పొందగలరు.

సం/- **శ్రీమతి అల్లు సుశీల**
సర్పంచ్, పెయ్యేరు గ్రామపంచాయితీ

సం/- **శ్రీ జి. రమేష్**
పంచాయితీ కార్యదర్శి, పెయ్యేరు గ్రామపంచాయితీ

నోట్: గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.

గ్రామపంచాయతీ కార్యాలయము, అడవినెక్కలం

టెండరు ప్రకటన

తేది.07-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 18-03-2025వ తేదీ ఉదయం 11.00 గంటలకు అడవినెక్కలం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 3.00 గం॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుధ్య సిబ్బంది	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పంపు ఆపరేటర్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	ఎలక్ట్రీషియన్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **షేక్ నిషాకలి**
గ్రామపంచాయితీ కార్యదర్శి, అడవినెక్కలం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **వేము రాజు**
సర్పంచ్, అడవినెక్కలం గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, పేరూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.02/2025 తేది.10-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పేరూరు గ్రామపంచాయితీ నందు 2025 - 26 సం॥లు అనగా ది. 01-04-2025 తేది నుండి ది. 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించు నిమిత్తం టెండర్లు పిలవడమైనది. టెండరు ది. 14-03-2025 తేది సాయంత్రం 4.00 గం॥లోగా గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని లేదా రిజిష్టర్ పోస్ట్ ద్వారా గాని అందజేసి రూ.50/- లు టెండరు డిపాజిట్ (ఒక్కొక్కరికి) చెల్లించి రశీదు పొందవలెను.

వ.నెం.	పని వివరము	కావలసిన వ్యక్తులసంఖ్య
1	పారిశుధ్య నిర్వహణ, వీధులు ఊడ్చుట, డ్రైన్లు శుభ్రపరుచుట SW Pc షెడ్ వద్ద పనిచేయుట	1
2	రక్షిత మంచినీటి సరఫరా పథకము నిర్వహణ-మోటరు స్విచ్ ఆపరేటర్ పైపు లైను రిపేరు మరియు ఓ హెచ్ ఎస్ ఆర్ లు శుభ్రపరుచుట మరియు క్లోరినేషన్	1
3	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ	1

టెండరు దరఖాస్తు ఫారం మరియు టెండరు దాఖలు చేయుటకు గాను నియమావళి మరియు ఇతర విషయముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయితీ పేరూరు వారి నుండి పూర్తి వివరములు పొందగలరు.

సం/- **శ్రీమతి పుట్టి మాధవీ రాణి**
సర్పంచ్, పేరూరు గ్రామపంచాయితీ

సం/- **శ్రీ జి. రమేష్**
పంచాయితీ కార్యదర్శి, పేరూరు గ్రామపంచాయితీ

నోట్: గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.